

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 30 | జనవరి | 2026 | పేజీలు : 12




# పండు వెన్నెల్లో... నిండు జాతర

తల్లి సమ్మక్క రాకతో పులకించిన మేడారం

చిలకల గుట్ట నుంచి సమ్మక్క తల్లిని గిరిజన సంప్రదాయాలతో తీసుకొని వచ్చిన పూజారులు

మూడు రౌండ్లు కాల్పులు జరిపి స్వాగతం పలికిన ఎస్పీ రామ్ నాథ్ కేకన్,

కోట్లల్లో తరలి వచ్చిన భక్తులు

మంగపేట/ మేడారం, జనవరి 29, సూర్య (మేజర్ న్యూస్): మేడారం గడ్డ పులకించింది, జన సందోహంతో నిండిపోయింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. మేడారం మహా జాతరలో రెండవ

మిగతా 2లో..



## సమ్మక్క-సారక్క జాతర గిరిజనుల మహాకుంభమేళా

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం

కేంద్ర,-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

2 లో

భక్తుల విశ్వాసానికి గౌరవంగా

## ఫైరింగ్ నిర్వహణ

మినీ మేడారం జాతరలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి



## ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

సమ్మక్క గద్దె చేరే సమయానికి కోటికి మించే అవకాశం

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




8 లో

# మామునూరు ఎయిర్ పోర్ట్ ను త్వరలో ప్రారంభిస్తాం

850 కోట్ల రూపాయలతో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపడుతాం

గతంలో 74 ఎయిర్ పోర్ట్ లు ఉంటే మోదీ వచ్చాక డబుల్ చేశాం


వికసిత్ భారత్ నాటికి 300 ఎయిర్ పోర్ట్‌లు నిర్మిస్తాం

రాష్ట్రాలు సహకరిస్తే ఎయిర్ పోర్ట్ ల నిర్మాణాలు చేపట్టడానికి మేము సిద్ధం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



3 లో



# సమ్మక్క-సారక్క జాతర

# గిరిజనుల మహాకుంభమేళా



మేడారం బృందం, జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా ఆలయాన్ని సందర్శించి సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు-డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు.తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ ,సమ్మక్క-సారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు.గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద్య1 లక్ష కోట్లు పీఎం జన్-మన్ యోజన కింద్య24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ,సమ్మక్క-సారక్క జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారు అని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి్య80 కోట్లు,రామప్ప దేవాలయ అభివృద్ధికి్య140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు్య3.70 కోట్లు మంజూరు చేశామని తెలియజేశారు సమ్మక్క-సారక్క పేరుతో్య890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# పండు వెన్నెల్లో... నిండు జాతర

మొదటి పేజీ తరువాయి..

ఘట్టమైన సమ్మక్క రాకతో భక్తులు పూనకాలతో ఊగిపోయారు. గురువారం ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య ముందుగా చిలకగుట్టకు చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భారీ బందోబస్త్ నడుమ చిలుక గుట్ట నుంచి తల్లి సమ్మక్కను తీసుకొని వచ్చే సమయంలో ఎస్పీ గౌరవ సూచికంగా గాలిలోకి కాల్పులు జరిపి స్వాగతం పలకడంతో, మేడారం మొత్తం మార్మోగి పోయింది. ఆదివాసీ పూజారులు తమ సంప్రదాయం ప్రకారం సమ్మక్క తల్లిని గద్దెల పైకి తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను దర్శించుకోవడం కోసం భక్తులు గద్దెల చుట్టూ బారులు తీరగా, గద్దెల ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోగా, పోలీస్ ప్రత్యేక బలగాలు ఎటువంటి తొక్కిసలాట జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## గద్దెలపై కొలువు తీరిన తల్లులు...

గురువారం తల్లి సమ్మక్క రాకతో నిండు జాతర ప్రారంభం అయింది. సమ్మక్క, సారలమ్మలు ఇద్దరు గద్దె మీద కొలువు దీరడంతో మహా పుణ్య క్షేత్రంగా మేడారం మొత్తం పులకించిపోయింది. గిరిజన బిడ్డల ఆరాధ్య దైవాలు ఇద్దరు గద్దెల మీద ఉన్న తరుణంలో భక్తుల్లో భక్తి పారవశ్యంతో పొంగిపోయింది. ఈ మహత్తర ఘట్టం కోసం రెండు సంవత్సరాలనుండి ఎదురు చూసిన భక్తులు వనం నుంచి జనం మధ్యకి వచ్చిన తల్లుల దర్శనం కోసం కోట్లల్లో తరలి వచ్చి, బంగారం(బెల్లం)తో మొక్కులు సమర్పించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి తమ కోర్కెలు తీర్చమని వేడుకున్నారు.



## అన్ని దారులు మేడారం వైపే...

నేడే నిండు జాతర కావడంతో అన్ని దారులు సైతం మేడారం భక్తులతో నిండిపోయాయి. బస్సులు, కార్లు, జీబులు, ట్రాక్టర్లతో పాటు ఇతర వాహనాలలో సైతం తండోప తండాలుగా భక్తులు తరలి వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలి వస్తున్నారు. దీనితో మేడారం మొత్తం భక్తులతో నిండిపోయింది. సుమారు 4 కోట్లకు పై చిలుకు భక్తులు మేడారం తల్లులను దర్శనం చేసుకోనున్నట్లు అధికారులు చెబుతున్నారు.





# భక్తుల విశ్వాసానికి గౌరవంగా ఫైరింగ్ నిర్వహణ

## మినీ మేడారం జాతరలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి

భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర వేళ ముల్కనూర్లో అమ్మవార్లు గద్దెలపైకి వచ్చే సమయంలో గతంలో ఫైరింగ్ సంప్రదాయం ఉండేదని, సుమారు 20 ఏళ్ల క్రితం వరకు ఈ ఆచారం కొనసాగిందని మంత్రి తెలిపారు. స్థానిక నాయకులు ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకురావడంతో డీజీపీ, సీపీతో చర్చించినట్లు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, సంప్రదాయాన్ని కొనసాగించేలా ప్రభుత్వం తరపున అమ్మవార్లకు స్వాగతంగా ఫైరింగ్ నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇది భక్తుల విశ్వాసానికి, సంప్రదాయానికి ప్రతీకగా గత 44 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆచారమని ఆయన అన్నారు. మినీ మేడారంగా పేరుగాంచిన ముల్కనూర్ సమ్మక్క జాతరను లక్షలాదిమంది భక్తులు దర్శించుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతమంతా సమృద్ధిగా





వర్షాలు కురిసి, పాడి పంటలతో కళకళలాడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు చెప్పారు. భీమదేవరపల్లి మండల రైతులు, అన్ని వర్గాల ప్రజలపై అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అలాగే ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కింది స్థాయి ప్రజల వరకు



ఎలాంటి ఆటంకం లేకుండా విజయవంతంగా కొనసాగాలని అమ్మవార్లను వేడుకున్నట్లు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కు అవసరమైన శక్తిని అందించాలని కూడా అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, జాతర చైర్మన్ జక్కుల ఐలయ్యతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా కొనసాగుతున్న

# మేడారం మహా జాతర



**రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**అవసరమైన వారికి తగిన వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు**

**అధికారులతో సమక్క సారలమ్మ జాతరను నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వం**



మేడారం(సూర్య ఉమ్మడి బ్యూరో) జనవరి 29, మేజర్ న్యూస్: తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లను బైక్ ల పై జిల్లా కలెక్టర్ దివాకర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తులకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుది ట్టంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని తెలిపారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం



జరుగుతు న్నది, అమ్మ వారి గద్దెల వద్ద శాని టేషన్ సిబ్బందితో ప్ర త్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగిందన్నా రు. అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమ ర్పించే మొ క్కలు ఎప్పటికప్పుడు తొలగి స్తున్నారని పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్ పోర్ట్ ను త్వరలో ప్రారంభిస్తాం

**మామునూరు విమానాశ్రయానికి కావలసిన తొమ్మది ఎకరాల భూమిని కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ మంత్రికి అందచేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, డిప్యూటి చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపి డాక్టర్ కడింయ కావ్య, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 29, మేజర్ న్యూస్: మామునూరు ఎయిర్ పోర్ట్ ను త్వరలో ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం వరంగల్ లోని మామునూరు విమానాశ్రయానికి కావలిసిన తొమ్మిది వందల నలభై తొమ్మిది ఎకరాల భూమిని కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, మండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపి డాక్టర్ కడియం కావ్య, వేం నరేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు అందచేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలన్నారు. రాష్ట్రాలు సహకరిస్తే ఎయిర్ పోర్ట్ ల నిర్మాణాలు చేపట్టడానికి మేము సిద్ధమన్నారు. కాకతీయుల వారసత్వం కలిగిన వరంగల్ కు ఒక ప్రత్యేక చరిత్ర ఉందని తెలిపారు. గతంలో 74 ఎయిర్ పోర్ట్ లు ఉంటే మోదీ వచ్చాక డబుల్ చేశామన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ ను త్వరలో ప్రారంభిస్తామని 850 కోట్ల రూపాయలతో ఎయిర్ పోర్ట్ అథారిటి ఆధ్వర్యంలో చేపడుతామన్నారు. టర్మినల్ బిల్డింగ్ కూడా కట్టే ప్రయత్నం చేస్తామని, మిగిలిని రెండు ఎయిర్ పోర్ట్ లకు సంబంధించి భూ సేకరణ పూర్తి అయినా తర్వాత ఆది కూడా పూర్తి చేస్తామన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మిస్తే అక్కడ ఆర్థికక అభివృద్ధి పెరుగుతుందని, ప్రపంచంలో అతి పెద్ద కంపెనీ మన హైదరాబాద్ కు వచ్చిందన్నారు. వికసిత్ భారత్ నాటికి 300 ఎయిర్ పోర్ట్ లు నిర్మించాలన్నారు. అభివృద్ధికి పోటీ పడుతూ చేయాలని రాజకీయం కాదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీద ఎంతో కమిట్మెంట్ తో పని చేస్తానో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా అంతే పని చేస్తానని తెలిపారు. రెండు నుండి రెండున్నర సంవత్సరం లోపు మామునూరు ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

రెండు రోజులుగా హైదరాబాద్ లో ఎయిర్ షో జరుగుతుందని తెలిపారు. వింగ్స్ ఇండియా ప్రొగ్రామ్ చాలా విజయవంతంగా జరిగిందన్నారు. 20 దేశాలు నుండి ప్రతినిధులు వచ్చారని, 120 దేశ విదేశాల కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్ట్ కల నేను చిన్నప్పటి నుండి వింటున్నానని, వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ సీఎం చొరవ తో ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. 696 ఎకరాల భూమి ఎయిర్ పోర్ట్ అథారిటీ వద్ద ఉందని, అదనంగా రన్ వే కోసం 200 ఎకరాల భూమి కావాలని కోరామన్నారు. ప్రభుత్వం 200 ఎకరాల ల్యాండ్ ను సేకరించినట్లు తెలిపారు. అనంతరం మంత్రులు ప్రసంగించారు.

## సమ్మక్క-సారక్క జాతరను జాతీయ పండుగ గుర్తింపు కోసం కేంద్రానికి విజ్ఞప్తి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



మేడారం బృందం జనవరి 29మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో సమ్మక్క -సారక్క జాతర ఇదే నని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భక్తుల సౌకర్యార్థం అనేక శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మేడారంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, సమ్మక్క-సారక్క జాతరను 'జాతీయ పండుగ'గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రుల పర్యటనతో ఈ అంశం త్వరలోనే సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారక్క జాతరను గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, మరో కుంభమేళాగా ఆయన అభివర్ణించారు.ఈ మహాజాతర విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బంది మరియు సహకరించిన మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇన్చార్జ్ మంత్రి పర్యవేక్షణలో కేవలం 90 రోజుల్లోనే ఆలయ అభివృద్ధి పనులు మరియు మౌలిక వసతులు పూర్తి చేసినట్లు తెలిపారు. సాధారణంగా నాలుగు రోజులపాటు జరిగే జాతరను, ఈసారి భక్తుల రద్దీ దృష్ట్యా విస్తృత ఏర్పాట్లతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటివరకు జాతర ప్రశాంతంగా,సవ్యంగా కొనసాగుతోందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఇతర జిల్లాల నుంచి వచ్చి సేవలందించిన సిబ్బంది, సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గద్దెల పునర్నిర్మాణం సహా మౌలిక సదుపాయాల పనులు నిర్ణీత కాలంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. సమ్మక్క-సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ జువల్ ఓరం గారికి విజ్ఞప్తి చేసినట్లు, అలాగే జాతర నిర్వహణకు మరింత ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కేంద్ర మంత్రులకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.లక్షలాది మంది భక్తులు హాజరవుతున్న ఈ మహాజాతరలో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంటూ, జాతర విజయవంతానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు, మీడియా మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పుర పాలక ఎన్నికల పరిశీలకులుగా శివ కుమార్ నాయుడు



హనుమకొండ, జనవరి 29 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలోని పరకాల పుర పాలక ఎన్నికల సాధారణ పరిశీలకులుగా సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియ మించింది. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడుకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమయ్యారు. పరకాల పురపాలక సంస్థకు సంబంధించిన అంశాలను గురించి ఈ సందర్భంగా చర్చించారు.



మేడారం (సూర్య బ్యూరో) జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ జాతర గురువారం భక్తులతో కిక్కిరిసిపోయింది. మేడారంలో ఎటు చూసినా భక్తుల సందడి కనిపిస్తుంది. కనుచూపు మేరలో ఖాళీ స్థలాలు లేకుండా దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో జన






# భక్తజన సంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర


**వనం నిండా... జన గుడారాలు**
**లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు**



గుడారాలతో నిండిపోయింది. సమ్మక్క తల్లి గద్దెకి వచ్చే కీలక ఘట్టం ఆసన్నం కావడంతో గద్దెల ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. సమ్మక్క దర్శనం కోసం రాష్ట్ర నలుమూలలతో పాటు చత్తీస్గడ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు లక్షలాదిగా మేడారానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించిన భక్తులు తడి బట్టలతోనే క్యూలైన్లలో తల్లుల దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనంతో మేడారం భక్తిశ్రద్ధలతో పులకించిపోయింది.























# వన దేవత లను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి

# మల్లు భట్టి విక్రమార్క దంపతులు , పి.సి.సి. చీఫ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు



మేడారం (సూర్య బ్యూరో) జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: మనదేవత లను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు మన దేవతల దర్శనానికి రాగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలు ఆదివాసి సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా ఘన స్వాగతం పలికారు. సమ్మక్క, సారలమ్మ లకు వారు నిలువెత్తు  బంగారం తో అమ్మవార్లకు మొక్కులు

ఆదివాసీ  సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా స్వాగతం పలికిన మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర రెవిన్యూ, హోసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి  శ్రీనివాస్ రెడ్డి



సమర్పించి అనం తరం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి



దర్శించుకున్నా రు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభి వృద్ధికి అభివృద్ధి చెందాలని తల్లులను వేడుకున్నామని తెలిపారు. చరిత్రాత్మక కట్టడాలు దేశప్రజల దృష్టి ని ఆకర్షిస్తున్నాయి. గతం కంటే ఈ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారని పేర్కొన్నారు. వనదేవతలు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల సుఖ సంతోషాలతో ఉంచాలని వేడుకున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.








# పాఠశాలల్లో స్టెమ్ విద్యా

# ప్రమాణాల మెరుగుదలకు సమిష్టి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 29 మేజర్ న్యూస్:పాఠశాలల్లో స్టెమ్ విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో సీమెన్స్, ప్రథమ్ సంస్థల ఆధ్వర్యంలో సైన్స్, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల విద్యలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ స్టెమ్  అంశాలలో నాణ్యమైన విద్యను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ జాతీయ విద్యా విధానం ఎన్ ఈ పి  జాతీయ పాఠ్యక్రమ రూపకల్పన ఎన్ సి ఎఫ్ కు అనుగుణంగా రూపొందించిన ఆధునిక అభ్యాస వనరులను పాఠశాలల్లో వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు.ఈ స్టెమ్






అభ్యాస వనరులను సీమెన్స్ ఇండియా, సీమెన్స్ స్టిఫ్టంగ్  ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించాయనిఉపాధ్యాయులు వీటిని తరగతుల్లో విస్తృతంగా వినియోగించి విద్యార్థులకు అందించాలని సూచించారు.పాఠశాల స్థాయిలోనే బలమైన విద్యా పునాదులు నిర్మిస్తే భవిష్యత్తులో విద్యార్థులు సాంకేతిక, పరిశోధనా, ఇంజినీరింగ్ రంగాలలో రాణించే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ఈ దిశగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం తెలంగాణ రైజింగ్ విజన్కు అనుగుణంగా రాష్ట్రాన్ని జ్ఞాన సమాజంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అదే విధంగా వికసిత భారత్ లక్ష్య సాధనకు కూడా తోడ్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పెంపొందించేందుకు అందరూ కలసి ముందుకు సాగాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సీమెన్స్ ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్, ప్రథమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, ప్రాజెక్టు లీడ్ జగదీప్, సయాలి, చిన్మయి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సచిన్ తూటే, రుచిక తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను

# పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



వర్ధన్నపేట, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి కిల్లు శివకుమార్ నాయుడు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం పరిశీలించారు. జిల్లాలోని వర్ధన్నపేట  మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. టీ. పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ వెంట మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహశీల్దార్ విజయ్, నోడల్ ఆఫీసర్ నరసింహమూర్తి, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## సజావుగా నామినేషన్ల స్వీకరణ
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా జరుపుటకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అభ్యర్థుల దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ పత్రాలకు జత చేయవలసిన దృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ లో జాగ్రత్తగా వ్యవహరించాలని అలాగే పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మున్నిపల్ ఎన్నికలు జరుపుటకు ఈ నెల 27వ తేదిన నోటిఫికేషన్ జారీ చేసిందని గుర్తుచేస్తూ, జనగామ జిల్లాలో జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులు, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీలో 18 వార్డులు మొత్తం 48 వార్డులకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తదనుగుణంగా ఎన్నికలు నిర్వహించుటకు ఈ నెల 28, 29 , 30వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయుటకు చివరి తేది అని అన్నారు. నామినేషన్ వేయాలనుకునే అభ్య ర్థులు చివరి రోజున హడావుడితో ఇబ్బందులు పడకుండా ముందుగా నామినేషన్లు దాఖ



లు చేయుటకు వీలుకల్పించుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులకు ఎమైనా సమస్యలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. రోజువారిగా దాఖలు అయిన నామినేషన్ల వివరాలను టి-పోల్ యాప్లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణలో జరుపుటకు రిటర్నింగ్ అధికారులను, నోడల్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఇతర బృందాలను ఇప్పటికే నిమించామని, సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో మున్సినల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 29 మేజర్ న్యూస్: మున్సిపాలిటీ కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నామినేషన్ల దాఖలులో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా కౌంటర్ల వద్ద తగిన సిబ్బందిని నియమించాలని, భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్వో డా. కుమారస్వామి, మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో బందో బస్తే ఏర్పాట్లను పరిశీలించిన మల్టి జోన్ 1 ఐజిపి, పోలీస్ కమీషనర్



మేడారం బృందం, జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): గత రెండు రోజుల నుండి మేడారం లోని సమ్మక్క సారళమ్మ జాతరలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను మల్టి జోన్ 1 ఐజిపి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గతంలో మేడారం జాతరలో విధి నిర్వహణలో పనిచేసిన విశేష అనుభవం నిజామాబాద్ సిపి సాయి చైతన్య సొంతం. మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల పట్ల అత్యంత భక్తిశ్రద్ధలతో పోలీసులు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. తల్లులను అత్యంత విశ్వాసంగా నమ్మే నిజామాబాద్ సిపి సాయి చైతన్య మేడారం జాతరలో విధి నిర్వహణ అంటే సమ్మక్క సారలమ్మ తల్లులకుబిసేవ చేసే భాగ్యంగా భావిస్తారు. ఈ క్రమంలోనే ఆయన విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పనిచేసే అన్ని అన్ని శాఖల అధికారులు సైతం ఇదే భక్తి భావంతో పనిచేయడం ఆ తల్లుల మహిమకు నిలువెత్తు నిదర్శనం.

## సమ్మక్క గద్దె వద్ద ఘనంగా వన మహోత్సవ పూజలు

మేడారం (సూర్య బ్యూరో) జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ వన దేవతల ఆలయంలోని సమ్మక్క గద్దె వద్ద గురువారం వన మహోత్సవ పూజలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆచారాలు, గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వన దేవతల ఆశీస్సులు లభించాలనే ఆకాంక్షతో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించగా, పూజారులు వన మహోత్సవ పూజను శాస్త్రోక్తంగా నిర్వర్తించారు. సమ్మక్క గద్దె పరిసర ప్రాంతం మంత్రోచ్చారణలతో, భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని





సంతరించుకుంది.ఈ సందర్భంగా పూజారులు వన దేవతల మహిమను, ప్రకృతితో మానవుడి అనుబంధాన్ని వివరించారు. వన సంపద పరిరక్షణతోనే సమాజానికి శ్రేయస్సు కలుగుతుందని, వన దేవతల అనుగ్రహంతో మంచి వర్షాలు, పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు.వన మహోత్సవ పూజల్లో పాల్గొన్న భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించగా, పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పూజల నిర్వహణకు ఆలయ ఈఓ, సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. వన దేవతల జాతరకు ముందస్తుగా నిర్వహించిన ఈ వన మహోత్సవ పూజలు భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి.





# భక్తులతో కిక్కిరిసిన గద్దెలు

జనసంద్రాన్ని తలపిస్తున్నవనదేవతల ప్రాంగణం

ఎత్తు బంగారం సమర్పిస్తూ మొక్కుల సమర్పణ

బుధవారం అర్ధరాత్రి గద్దె పైకి చేరుకున్న సారలమ్మ


అమ్మవారు, పగిడిద్ద రాజులు, గోవిందరాజులు

పుష్కారాలను తలపిస్తున్న జంపన్న వాగు











మేడారం(సూర్య ఉమ్మడి బ్యూరో), జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: మేడారం భక్తజన జాతరగా మారింది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో వనదేవతల ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది. తెలంగాణ నుంచే కాకుండా మహారాష్ట్ర, ఏపీ, చత్తీస్గఢ్ రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి ఆదివాసి గిరిజనులు, భక్తులు మేడారానికి తరలివచ్చారు. దీంతోమేడారానికి వచ్చే దారులన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. వెంట తెచ్చుకున్న కోళ్లను వనదేవతల గద్దెల సమీపంలో గాల్లోకి ఎగురవేస్తూ భక్తులు సందడి చేస్తున్నారు. కుటుంబాలను చల్లగా దీవించు తల్లీ అంటూ దేవతలను కొలుస్తున్నారు. ఎత్తు బంగారాలను సమర్పిస్తున్నారు. వచ్చే రెండు రోజులు భారీ సంఖ్యలో భక్తులు మేడారంకు తరలిరానున్నారు. మేడారం వెళ్లే దారి పొడవునా గిరిజన మహిళల నృత్యాలు,దొరల కొమ్ము బూరల శబ్దాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడి వాతావరణం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తుతోంది. విదేశాల నుంచి కూడా మానవ శాస్త్ర పరిశోధకులు ఈ అరుదైన గిరిజన సంస్కృతిని అధ్యయనం చేయడానికి విచ్చేస్తున్నారు. ఇప్పటికే సారలమ్మ అమ్మవారు పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి వచ్చారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని గత నెల రోజుల నుంచే భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి రూ. 251 కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తి చేసింది. అడవి తల్లుల ఆశీస్సుల కోసం లక్షలాది మంది భక్తుల రాకతో మేడారం అడవి పులకించిపోతోంది. ఆధునిక కాలంలోనూ ఆదివాసీ సంప్రదాయాలు ఎంత శక్తివంతంగా ఉంటాయో చాటిచెప్పే ఈజాతర, కేవలం ఒక పండుగ మాత్రమేకాదు.. అది కోట్లాది మంది నమ్మకం. మేడారంలో ఎక్కడ చూసినా బెల్లం (బంగారం) కుప్పలే కనిపిస్తున్నాయి. భక్తులు తమ కోరికలు తీరినందుకు కృతజ్ఞతగా తల్లులకు'బంగారం' సమర్పించుకుంటున్నారు. గిరిజన ఆచారం ప్రకారం వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నజంపన్న వాగు ఇప్పుడు భక్తుల స్నానాలతో జన సముద్రాన్ని తలపిస్తోంది. వాగులోస్నానం చేస్తే పాపాలు తొలగిపోతాయనిభక్తుల ప్రగాఢ విశ్వాసం. జంపన్న వాగు పుష్కరశోభను తలపిస్తున్నది. కాగా గద్దెల వద్ద తొక్కిసలాట జరగకుండా అత్యాధునిక సెన్సార్ల ద్వారా రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. 50కి పైగా మొబైల్ మెడికల్ యూనిట్లు, ఎమర్జెన్సీ కోసం ఎయిర్ అంబులెన్స్ సౌకర్యం సిద్ధంగా ఉన్నాయి.

## భక్తుల కోసం ప్రత్యేకంగా మేడారం యాప్...

భక్తుల కోసం ప్రత్యేకంగా మేడారం యాప్ అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా పార్కింగ్ ప్లేసులు, ట్రాఫిక్ అప్డేట్స్ తెలుసుకోవచ్చు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర స్వయంగా జాతర ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 42 వేల మంది ప్రభుత్వ సిబ్బందిని విధుల్లో ఉన్నారు. భక్తులు ప్రశాంతంగా వనదేవతలను దర్శించుకుంటున్నారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తుల రద్దీతో విద్యుత్ వెలుగులతో రాత్రి వేళ అద్భుతమైన దృశ్యంతో మేడారం మెరిసిపోతున్నది. చిన్న చిన్న వాగుల ఒడ్డున, చెట్లకింద వేలాది మంది భక్తులు వంటలు చేసుకుంటూ, చిన్న చిన్న దీపాల వెలుగులో ఆనందంతో కుటుంబ సభ్యులతో సేద తీరుతూ ఈ పర్యటనను మధిలో నిలుపుకుంటున్నారు.బందు మిత్రులతో కులమతాలకు అతీతంగా అందరూ ఒకే చోట కూర్చుని భోజనం చేయడం ఇక్కడి ప్రత్యేకత. చాలామంది భక్తులు తమ ఇళ్ల నుంచే బియ్యం,పప్పు తెచ్చుకుని, మేడారం చెట్ల కింద 'వనభోజనాలు' చేస్తారు. ఇది ఒక గొప్ప పర్యాటక అనుభవాన్ని కూడా ఇస్తుంది. మేడారంఅంటే కేవలం మొక్కులు తీర్చుకోవడం మాత్రమే కాదు, అది తెలంగాణ గిరిజన అస్తిత్వానికి, ధైర్యానికి ప్రతీక. ఆధునిక ప్రపంచంలో మనిషికి, ప్రకృతికి ఉన్న విడదీయరాని బంధాన్ని ఈ జాతర గుర్తు చేస్తుంది.

# పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 29 ,మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర రంజాన్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో జనగామ ఆర్డీవో గోపి రామ్, ఎసిపి ఘన్సూర్ భీమ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన వచ్చే నెల 18 తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రాత్రి 11:30 గంటల వరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వాట్సాప్ గ్రూపు ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్ , తాసిల్దార్లు, జిల్లా అధికారులు ,మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





# అడుగడుగునా పోలీస్ భద్రత

### మేడారంకి కోట్లల్లో తరలి వస్తున్న భక్తులు

### ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు

మంగపేట/మేడారం, జనవరి 29, సూర్య(మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క- సారలమ్మను దర్శించుకోవడం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, అడుగడుగునా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. తాడ్వాయి నుంచి మొదలుకొని మేడారం వరకు అరకిలో మీటర్ కి ఒక బేస్ క్యాంపు ఏర్పాటు చేసి భక్తులకు , మరియు వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. సమ్మక్క- సారలమ్మ గద్దెల వద్ద సైతం ప్రత్యేక బృందాలను నియమించి భక్తులను దర్శనం అనంతరం వెంట వెంటనే బయటకు పంపిస్తున్నారు. గురువారం సమ్మక్క సైతం గద్దెకు చేరడంతో భక్తుల తాకిడి తీవ్రంగా పెరిగింది. ఈ సందర్భంగా విఐపి, వివిఐపి సాధారణ మార్గాల గుండా భక్తులను దర్శనం కోసం పోలీసు అధికారులు పంపిస్తున్నారు. ఇప్పటికే సుమారు 2 కోట్లకి పై చిలుకు భక్తులు తల్లులని దర్శనం చేసుకున్న నేపథ్యంలో ఇంకా భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం



మేడారం (సూర్య ఉమ్మడి బ్యూరో), జనవరి 29, మేజర్ న్యూస్: మేడారం సమ్మక్క–సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ, ఈరోజు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను

**సమ్మక్క గద్దె సమయానికి**
**కోటికి మించే అవకాశం**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

### మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరణ...

మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు.

### బాసర-భద్రాచలం టెంపుల్ సర్క్యూట్..

దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.

### జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిక...



జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప–లక్నవరం–జంపన్న వాగు వరకు పైప్లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్డ్యామ్లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

### మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం...

మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

### దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి...

సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్–లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం, మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.

### శనివారం వనప్రవేశం...

శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

---



**కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన మంత్రులు**
**పొంగులేటి , సీతక్క, లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ లు**



మేడారం ( సూర్యమ్మడి బ్యూరో), జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరం మేడారం సమ్మక్క–సారలమ్మ దర్శనానికి రాగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర లు ఘన స్వాగతం పలికారు. డోలు–డప్పులతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు కేంద్ర మంత్రులకు స్వాగతం పలికారు.



## సమ్మక్క-సారక్క జాతరకు జాతీయ పండుగ గుర్తింపు కోసం
## కేంద్రానికి మంత్రులు పొంగులేటి, సీతక్క విజ్ఞప్తి

మేడారం బృందం, జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో సమ్మక్క–సారక్క జాతర ఇదేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భక్తుల సౌకర్యార్థం అనేక శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడారంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సమ్మక్క–సారక్క జాతరను 'జాతీయ పండుగ'గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రుల పర్యటనతో ఈ అంశం త్వరలోనే సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమ్మక్క–సారక్క జాతరను గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, మరో కుంభమేళాగా ఆయన అభివర్ణించారు. ఈ మహాజాతర విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బంది మరియు సహకరించిన మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్య మంత్రి సూచనల మేరకు ఇన్చార్జ్ మంత్రి పర్యవేక్షణలో కేవలం 90 రోజుల్లోనే ఆలయ అభివృద్ధి పనులు మరియు మౌలిక వసతులు పూర్తి చేసినట్లు





తెలిపారు. సాధారణంగా నాలుగు రోజులపాటు జరిగే జాతరను, ఈసారి భక్తుల రద్దీ దృష్ట్యా విస్తృత ఏర్పాట్లతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జాతర ప్రశాంతంగా, సవ్యంగా కొనసాగుతోందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఇతర జిల్లాల నుంచి వచ్చి సేవలందించిన సిబ్బంది, సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గద్దెల పునర్నిర్మాణం సహా మౌలిక సదుపాయాల పనులు నిర్ణీత కాలంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. సమ్మక్క–సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం కి విజ్ఞప్తి చేసినట్లు, అలాగే జాతర నిర్వహణకు మరింత ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కేంద్ర మంత్రులకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తులు హాజరవుతున్న ఈ మహాజాతరలో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంటూ, జాతర విజయవంతానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు, మీడియా మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు భూమి అప్పగించడం

# చరిత్రలో నిలిచిపోయే రోజు




### అదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖ కు అప్పగించడం చరిత్రలో






నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్ ఫోర్ట్ నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోకపోవడంతో వరంగల్ ఎయిర్పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# మినీ మేడారంలో చారిత్రాత్మక ఘట్టం

### 25 ఏళ్ల తర్వాత పునరుద్ధరించిన ఫైరింగ్ సంప్రదాయం

### గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపిన ఏసిపి



భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య): మినీ మేడారంగా పేరుగాంచిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఈసారి చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. దాదాపు 25 ఏళ్ల క్రితం నిలిచిపోయిన సంప్రదాయ ఫైరింగ్కు మళ్లీ ప్రాణం పోసే అవకాశం ఈ జాతర ద్వారా లభించింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఈ పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించగా, భక్తులు, గ్రామస్తుల్లో అపార ఆనందం వ్యక్తమైంది. బూడిద గుట్ట నుంచి సమ్మక్క అమ్మవారి ఆగమనం సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలు, పూజా విధానాల నడుమ అమ్మవారికి ఘన స్వాగతం లభించింది. ఈ సమయంలో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు ఐదు రౌండ్ల కాల్పులు జరిపి అమ్మవారికి సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఫైరింగ్ కార్యక్రమం జాతర వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చి, గత జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసింది. సమ్మక్క అమ్మవారి ఆగమనంతో ముల్కనూర్ గ్రామం భక్తిశ్రద్ధలతో మునిగిపోయింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ, సంప్రదాయ వేషధారణలో పాల్గొన్నారు. గ్రామమంతా డప్పులు, గిరిజన నృత్యాలు, జయజయధ్వానాలతో మార్మోగింది. జాతరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. 25 ఏళ్ల తర్వాత తిరిగి ప్రారంభమైన ఫైరింగ్ సంప్రదాయం ఈ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ముల్కనూర్ మినీ మేడారం జాతర చరిత్రలో మరో ముఖ్యమైన అధ్యాయంగా నిలిచింది.

## మేడారం జాతరలో విద్యుత్ సేవలు ప్రశంసనీయం



మేడారం జాతరలో నిరంతర విద్యుత్ సరఫరాలో విద్యుత్ శాఖ నిరంతర ఏర్పాట్లు

మేడారం బృందం, జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య) : మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో విద్యుత్ శాఖ ది ప్రత్యేకమైన పాత్ర. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు. మేడారంలో రౌండ్ ద క్లాక్ విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా తీరు తెన్నులను పర్యవేక్షిస్తున్నారని డైరెక్టర్ ఆపరేషన్ , ప్రాజెకట్స్ టి.మధుసూదన్ , మోహన్ రావు తెలిపారు. విద్యుత్ పరంగా మేడారంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ మిరుమిట్లు గొలిపేలా వెలుగుల మేడారంగా తీర్చిదిద్దిన ఎన్పీడీసీఎల్ అని అన్నారు . వెలుగుల జిగేల్ మనేలా తీరిచిద్దిన మేడారంకు అధికారులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది నిత్యం 24/7 విధులు నిర్వహిస్తున్నారన్నారు. చీప్ ఇంజనీర్లు కె. రాజు చౌహన్, ఆశోక్ పర్యవేక్షణలో నలుగురు సూపరిండెంట్ ఇంజనీర్లు, ఏడుగురు డివిజన్ ఇంజనీర్లు, 30 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు 150 నుండి 500 మంది ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులు మూడు బ్యాచ్లో 30 మంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారనీ చెప్పారు. వీరు తమకు కేటాయించిన ప్రాంతాల్లో లైన్ పెట్రోలింగ్ చేస్తూ లోపాలను గుర్తిస్తూ సరి చేస్తారు. రాత్రి, పగలు లేకుండా అహో రాత్రులు కష్టపడుతూ విధులు నిర్వర్తిస్తూ భక్తులకు విద్యుత్ పరంగా ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు . ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తూ , విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లైన్లకు స్పేసర్ లు పెట్టడం జరిగిందని ,భద్రతకు పెద్దపేట వేశామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశామని డైరెక్టర్లు టి.మధుసూదన్, వి.మోహన్ రావు తెలియజేశారు. శాశ్వత ప్రాతిపదికన జంపన్న వాగు ఇరువైపుల 6 టవర్లు ఏర్పాటు చేశామని, నిరంతరం ట్రాన్స్ఫార్మర్ల వద్ద సిబ్బంది లోడ్ తనిఖీ చేస్తూ ఉంటారని ,ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తెలియజేసేలా రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా వెంటనే సమాచారం కంట్రోల్ రూమ్ కు చేరవేస్తుందని, అక్కడ ఉన్న సిబ్బంది కి తెలియజేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని , ఎక్కడ సమస్య దగ్గరలో ఉన్న విద్యుత్ సిబ్బందికి తెలపాలని కోరారు.

## మేడారంలో క్యూ లైన్ అన్ని ఫుల్

మేడారం (సూర్య బ్యూరో ), జనవరి 29 మేజర్ న్యూస్, మేడారం లో క్యూ లైన్ల అన్ని భక్తులతో ఫుల్ కావడంతో భక్తులు తల్లుల దర్శనం కోసం ప్రధాన





రహదారి వరకు నిలిచిపోయారు. గురువారం పలువురు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు రావడంతో సమ్మక్క గద్దపై పూజారులు పలుమార్లు పూజలు చేస్తుండడంతో దర్శనాలు నెమ్మదిగా సాగాయి. దీంతో భక్తులు కూడా అధిక సంఖ్యలో తరలి రావడంతో ఒక్కసారిగా క్యూ లైన్ లన్నీ భక్తులతో నిండిపోయాయి.

## ఒత్తిడి లేకుండా పరీక్షలకు

# సన్నద్ధం కావాలి

### కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య

### గాంధీ నగర్ ఎం జె పి లో విద్యార్థులకు

### పరీక్ష సామాగ్రి బహుకరణ

గణపురం రూరల్ జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య అన్నారు. గురువారం సాయి చైతన్య జన్మదిన పురస్కరించుకొని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎం జె పి ఆశ్రమ పాఠశాలలో 70 మంది పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి ప్యాడ్ లుపెన్నులు బహు





కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో 10వ తరగతి ఒక మైలురాయని కష్టపడి ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని కన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తారని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సిపి సాయి చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు పరీక్ష సామాగ్రి అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# సమాజానికి మేలు జరిగే కథనాలు రాయాలి

### ప్రజలకు నమ్మకం కలిగేలా పత్రికలు పనిచేయాలి

### నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య

### భూపాలపల్లి జిల్లా సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన సిపి

గణపురం రూరల్, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: సమాజానికి మేలు జరిగే కథనాలు రాయాలని ప్రజలకు నమ్మకం కలిగేలా పత్రికలు పనిచేయాలని నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా సూర్య పత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలపై విశ్వసనీయత పెరిగేలా జర్నలిస్టులు పనిచేయాలని సూర్య దినపత్రికను ప్రజలు మరింతగా ఆదరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం సీఐ కరుణాకర్ రావు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ,ఎస్ఐ రేఖ అశోక్, కోటగుళ్ల పరిరక్షణ



కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ ఆవుల కిరణ్, సూర్య భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, గణపురం రూరల్ రిపోర్టర్ గొర్రె ఎల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర సందర్భంగా నేడు సెలవు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: మేడారం మహాజాతర సందర్భంగా ఈ నెల 30వ తేదీ (శుక్రవారం) జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండవ శనివారం)₹ను పనిదినంగా పరిగణించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.2

## మద్ది మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



నల్లబెల్లి, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: మద్ది మేడారం సమ్మక్క సారలమ్మను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన పీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి , జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, నాగరాజు, సర్పంచ్ ఎరుకల లలిత, రఘు,ఎంవి పల్లి సర్పంచ్ ఏడాకుల సరోజన, సంపత్ రెడ్డి ,పార్టీ అనుబంధం సంఘాల అధ్యక్ష ,కార్యదర్శులు, వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు పార్టీ కార్యకర్తలు, మాధవ రెడ్డి అభిమానులు, మండలనికి చెందిన వివిధ గ్రామాల భక్తులు, అధికారులు పాల్గొనారు.



# బాసర నుండి భద్రాచలం వరకు 2500 కోట్లతో టెంపుల్ సర్క్యూట్

**మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాలలో విస్తరణ**

**నిన్నటి నుండి ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం**

**సమ్మక్క గద్దె సమయానికి కోటికి మించే అవకాశం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క వెల్లడి**

మేడారం బృందం, జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం సమ్మక్క సారలమ్మ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసేందుకు బాసర నుండి భద్రాచలం వరకు 2500 కోట్లతో టెంపుల్ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రులు వెల్లడించారు. మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క తెలిపారు. మేడారంలో మీడియాతో వారు మాట్లాడుతూ గురువారం వరకు దాదాపు 80 లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా




కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. బాసర-భద్రాచలం టెంపుల్ సర్క్యూట్ దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు 2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.

### జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిక

జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప-లక్నవరం-జంపన్న వాగు వరకు పైప్లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్డ్యాములు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

### మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం

మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# మాజీ సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు

# కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ రాజకీయానికి నిదర్శనం

**పరకాల మాజీ ఎమ్మెల్యే**

**చల్లా ధర్మారెడ్డి**



పరకాల, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయానికి, అధికార మదానికి ప్రత్యక్ష నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను దాచుకోవడానికి కేసీఆర్ మీద కక్ష సాధింపు రాజకీయాలను సాగిస్తోందని ధ్వజమెత్తారు. పాలన చేతకాక, ప్రతిపక్ష నాయకులను భయపెట్టడమే కాం గ్రెస్ ప్రభుత్వ అసలు అజెండా అయిందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి వరకు ప్రతి అడుగులో ప్రజల కోసం పోరాడిన కేసీఆర్ ను సిట్ నోటీసులతో భయపెట్టాలనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ భ్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ నిజాయితీ, నిబద్ధతపై ప్రజలకు ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు, సిట్ నోటీసులు, విచారణల పేరుతో దాడులకు దిగుతోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి కాదా? అని ప్రశ్నించారు. ఇలాంటి నీచమైన రాజకీయ కుతంత్రాలను బిఆర్ఎస్ పార్టీ గానీ, తెలంగాణ ప్రజలు గానీ ఎప్పటికీ సహించరని, కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి త్వరలోనే ప్రజలే బుద్ధి చెబుతారని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ను తాకితే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకినట్టేనని, ఈ రాజకీయ వేధింపులకు గట్టి ప్రతిఘటన తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



పరకాల, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణం లోని 9వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పరకాల పట్టణ పద్మశాలి సంఘము అధ్యక్షులు బాసాని దయాకర్ గురువారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారితోపాటు క్యాతం సమ్మయ్య, అడికిచర్ల పరమేష్, సాంబయ్య, మహేందర్ రెడ్డి, హసీమియా, ఐదో వార్డ్ కు చెందిన పంచగిరి శ్యామ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పరకాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొజ్జం రమేష్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కందకట్ల నరహరి, వార్డు అధ్యక్షుడు దార్న వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ లో చేరిన మాజీ కౌన్సిలర్ బండారి కవిత కృష్ణ



పరకాల, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బండారి కవిత కృష్ణ కాంగ్రెస్ పార్టీని వీడుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గురువారం బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బండారి కవిత కృష్ణ ను ప్రకటిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య పూజలు



గణపురం రూరల్, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరా లయం కోటగుళ్లలో నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ గురువారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సిపి జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సిపి జన్మదిన సందర్భంగా శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరా జు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సిపి సాయి చైతన్య జన్మదిన సందర్భంగా గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ లు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.









## నీరుకుళ్ళ శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఇనగాల

ఆత్మకూరు జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న వరంగల్ కుడా చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి . తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కుడా కార్యాల యంలో గంగపుత్ర సొసైటీ వారి నూతన డైరీని ఆవిష్కరించారన్నారు.

## రెండవ రోజు ఆత్మకూరులో మహా అన్నదానం నిర్వాహకులు వెనిశెట్టి శశిధర్ దంపతులు



ఆత్మకూరు జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు కేంద్రంలోని కెనరా బ్యాంక్ పక్కన సూర్యా మెస్ ప్రొప్రైటర్ వెనిశెట్టి శశిధర్ దంపతులు సతీ సమేతంగా గురువారం రెండవ రోజు కూడా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా మేడారం సమ్మక్క సారలమ్మ భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్నానని ఈసారి కూడా మూడు రోజులపాటు అంటే బుధవారం గురువారం శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. శశిధర్ మాట్లాడుతూ అన్నదాన భోజనాలు వడ్డించే కార్య క్రమంలో సహాయకులుగా తమ బంధువులు స్నేహితులు ఆత్మకూరు గ్రామస్తులు తాళ్ల కిరణ్, సతీష్ , లక్ష్మి, మనోహర్ తదితరులు కార్య క్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

గూడూరు జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య ) ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలుస్తూ ప్రజలకు విశ్వసనీయమైన జర్నలిజం తో సూర్య దినపత్రిక ముందుకు వెళుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అన్నారు, గురువారం రోజున మండల కేం ద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో





పత్రికల పాత్ర అత్యంత కీలకమని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తుందని నిష్పక్ష పాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు, అనంతరం ఎక్సైజ్ సి ఏ ఎన్ బిక్షపతి ఎస్ ఐ ఎస్ రాజేశ్వరి లు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ లు



సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.